



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఫిబ్రవరి 5, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు మృతి



రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు చనిపోయాడు. సోధి గజేంద్ర తదితర సుమారు 20 మంది మావోయిస్టులతో కూడిన కుంటా ఏరియా కమిటీ సమావేశమవుతున్నట్లు అందిన సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా భేజీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నగరం, పంటాభేజీ గ్రామాల మధ్య ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఘటనలో ఒక మావోయిస్టు చనిపోయాడు.

## వ్యవస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తోంది: ఖర్గే




త్రిస్సూర్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను క్రమబద్ధంగా నిర్వీర్యం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ప్రతిపక్ష నేతలపై తప్పుడు, నిరాధార ఆరోపణలు చేసేందుకు ఈడీ, సీబీఐ, ఐటీ వంటి విభాగాలను ఆయుధాలుగా వాడుకుంటోందన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు గాను ఆదివారం ఆయన కేరళ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. త్రిస్సూర్‌లోని తెక్కునాడు మైదాన్‌లో కాంగ్రెస్ నిర్వహించిన 'మహాజన సభ'నుద్దేశించి మాట్లాడారు. సమావేశంలో 25వేలకు పైగా బూత్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బ ణం విపరీతంగా పెరిగాయని, దేశంలో పేద, ధనిక అంతరాలు రోజురోజుకూ ఎక్కువవుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు.

## కేంద్రానిది ఆర్థిక ఉగ్రవాదం: టీఎంసీ



కోల్‌కతా: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ అధికార పార్టీ టీఎంసీ విరుచుకుపడింది. కేంద్రం ఆర్థిక సమాఖ్య ఉగ్రవాదానికి పాల్పడుతోందని ఆరోపించింది. టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రియాన్ ఆదివారం కోల్‌కతాలో మీడియాతో మాట్లాడారు. తామిచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను బెంగాల్ ప్రభుత్వం అందజేయలేదంటూ కేంద్రం చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించే పార్టీ అధికారంలో ఉన్నందునే రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి విమర్శలు చేస్తోందని ఎంపీ ఒబ్రియాన్ అన్నారు. కాగ్ నివేదికలోని అంశాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తూ వ్యతిరేక ప్రచారానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుందని పేర్కొన్నారు.



# సభలో తేల్చుకుందాం!

## కృష్ణా ప్రాజెక్టులపై కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

- ఎంతసేపైనా మాట్లాడండి.. ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చేయం
- కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించే నిర్ణయం తీసుకున్నది
- కేసీఆర్ హయాంలోనే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే పదేళ్ల
- బీఆర్ఎస్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగింది
- అన్ని ఆధారాలున్నాయి.. వాటిని ప్రజల ముందు పెడతాం
- గత సర్కారు కృష్ణా ప్రాజెక్టులను ఎడారి చేసింది: ఉత్తమ్

కేసీఆర్ నల్లగొండకు వెళ్లేముందు అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలి. ఆయనకు ఎంత సమయం కావాలంటే అంత కేటాయిస్తాం. ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చెయ్యం. ప్రతి అంశంపై చర్చించాలి. చెయ్యి నొప్పి, కాలు నొప్పి అని సాకులు చెప్పి సమావేశాలకు గైర్హాజరు కావొద్దు. ఎంతసేపైనా చర్చిద్దాం. కావాలంటే చద్దర్లు, దుప్పట్లు కూడా తెచ్చుకోండి. అవసరమైతే తలుపులేసి మాట్లాడుకుందాం. కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావు కూడా రావాలి. ఎమ్మెల్సీ కవిత కూడా హాజరుకావొచ్చు. అవసరమైతే ఉభయసభలను ఒకే సమయంలో సమావేశపరుస్తాం.

హైదరాబాద్: అరవై ఏళ్ల ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ధనదాహానికి తెలంగాణ బలైందని, రాష్ట్రంలో కృష్ణాబేసిన్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు ఎడారిగా మారాయని పేర్కొన్నారు. రాష్ట్ర సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేసిన కేసీఆర్.. ఇప్పుడు ప్రాజెక్టులను కృష్ణాబోర్డుకు అప్పగిస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వా న్ని బదనాం చేస్తున్నారన్నారు. త్వరలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో సాగునీటి ప్రాజెక్టులు, నిధుల వినియోగం, నీటి పారుదల అంశాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు. దమ్ముంటే ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు. ఆదివారం సచివాలయంలో మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండా సురేఖలతో కలిసి రేవంత్ మీడియాతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

2లో



2లో

## చీకటి ఉంటేనే కదా వెలుగు విలువ తెలుస్తుంది: కేటీఆర్



2లో

## 'నమ్మి ఓట్లేసిన ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోంది'



2లో

## దేశాల సమన్వయంతోనే న్యాయ వితరణ

కామన్వెల్త్ దేశాల అటార్నీలు, సొలిసిటర్ జనరళ్ల సదస్సులో మోదీ

# వరికి రూ. 500 బోనస్

## వచ్చే వానాకాలం సీజన్ నుంచే అమలు: వ్యవసాయమంత్రి తుమ్మల



హైదరాబాద్: వచ్చే వానాకాలం సీజన్‌లో పండించే వరికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. జూన్‌లో నిర్వహించే 'గ్లోబల్ రైస్ సమ్మిట్' బ్రోచర్ ఆవిష్కరణ సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమ్మిట్ నిర్వాహకులు డాక్టర్ జానయ్య, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కమిషనర్ గోపి, విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కేశవులు, మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు వరి తక్కువ వేయాలని, అందుకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు సాగు చేసి, పంటల సాగులో సమతుల్యత పాటించాలన్నారు. వరితోపాటు అన్ని పంటలకు కూడా కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతుధర ఇవ్వాలని కోరారు. వివిధ దేశాలకు వరి ఎగుమతులపై కేంద్రం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆంక్షలు రాష్ట్రానికి ప్రతిబంధకంగా ఉన్నాయని, రైస్ పాలసీపై కేంద్రం పునరాలోచించుకోవాలన్నారు. కేరళ ప్రజలు దొడ్డు బియ్యం, కర్నాటక ప్రజలు సన్నబియ్యం, మరికొన్ని ఇతర రాష్ట్రాల్లో జనం చిట్టి ముత్యాలు వంటి రకాల బియ్యం వాడుతారని, ఆ ప్రకారం ఆయా రాష్ట్రాలకు తెలంగాణ నుంచి రైస్ అమ్ముకునేలా అవకాశం కల్పించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. ఎంత అవసరమైతే అంతమేరకు వరి సాగు చేయాలని, ఎగుమతులు పెంచడం వల్ల రాష్ట్రంలో అదనపు వరిని విక్రయించడానికి వీలుకలుగుతుందని పేర్కొన్నారు. ఆ మేరకు కేంద్రం ఆలోచించి తెలంగాణ రైతులకు మేలు చేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఇస్తు న్న రేషన్‌రైస్ ఎవరూ వాడుకోవడం లేదని తుమ్మల అభిప్రాయపడ్డారు.


# దేవరకొండ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా జూలూరు ధనలక్ష్మి బాల నారాయణగౌడ్



దేవరకొండ ఫిబ్రవరి 04 వార్తా మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల లో భాగంగా దేవరకొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ (ఇన్చార్జి) గా తాటికోల్ మాజీ సర్పంచ్ , భారత్ జోడోయాత్రి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో దేవరకొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమించిన కాంగ్రెస్ అధిష్టానానికి కేంద్ర నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేవరకొండ నుండి అత్యధిక మెజారిటీని ఇస్తామని ఆమె తెలిపారు. సాధారణ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీనీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారని, ప్రస్తుతం మరింత మెజార్టీ ఇచ్చే దిశగా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. దేవరకొండ నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పనిచేస్తానని ఆయా మండలాల నాయకులతో ఎల్లప్పుడూ చర్చలు నిర్వహిస్తనని ఆమె తెలిపారు. కేంద్ర స్థాయిలో పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశం భారత దేశ యువత రాహుల్ గాంధీ నేతృత్వంలో పనిచేయడానికి యువత ఎదురుచూస్తుందని ఆమె అన్నారు. సాధారణ ఎన్నికల లలో వచ్చిన ఫలితాలు పార్లమెంట్ ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ఎప్పటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోట గానే ఉంటుందని ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గం అప్పుడు ఇప్పుడు కాంగ్రెస్ జెండా ఖిల్లా పై ఎగురుతూనే ఉంటుందని ఆమె అన్నారు. దేవరకొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి కి రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానానికి కేంద్ర కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు పార్టీ పెద్దలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు..

## ప్రజా సేవకు రాజకీయాలే అక్కర్లేదు..

# తేల్చేసిన ఇన్ఫీ మూర్తి



ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి తన భవిష్యత్ ప్రణాళికలను బయట పెట్టారు. మిగతా తన జీవితం తన పిల్లలు, మనుమలతో గడిపేందుకు, సంగీతం వినేందుకు, ఫిజిక్స్ నుంచి ఎకనామిక్స్ వరకూ విభిన్న రకాల పుస్తకాలు చదివేరేందుకు ప్లాన్ చేసుకున్నానని ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. రాజకీయాల్లోకి చేరేందుకు తనకు ఎటువంటి ప్రణాళికల్లేవని కుండబద్ధలు కొట్టారు.'రాజకీయాల్లోకి రావాలంటే నేను వృద్ధుడ్ని. నాకు ఇప్పుడు 78 ఏండ్లు' అని రాజకీయాల్లో వస్తారా? అన్న ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రచయిత-దాత నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి సైతం ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయాల్లో చేరాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.'ఇతరుల పట్ల గౌరవంగా ఎలా ఉండాలో నా పిల్లలకు ఆప్యాయంగా చెబుతాను. మన సమాజంలో ప్రజలు ఇప్పటికీ తమ మరుగుదొడ్లు శుభ్రం చేయడం తమ పని కాదన్నట్లు భావిస్తారు. ఈ విషయంలో నా పిల్లలకు ఒక విషయం చెబుతాను. అదేమిటంటే ఇతరులెవ్వరూ మనకంటే తక్కువ కాదు' అని నారాయణ మూర్తి తెలిపారు. తమ ఇంట్లో బాత్‌రూమ్‌లు తమ పిల్లలే శుభ్రం చేసేలా ప్రోత్సహిస్తానని అన్నారు. ఇప్పటికీ సంపన్న కుటుంబాల్లో స్వయంగా మరుగుదొడ్లు పరిశుభ్రం చేయడం నిషిద్ధం' అని చెప్పారు. 'నా పిల్లలు చాలా ఆసక్తిగా ఉంటారు. వారు చాలా ప్రశ్నలతో ఎదురు చూస్తుంటారు. ఏ ఒక్కరినీ మనకంటే తక్కువగా చూడొద్దు అని వారికి చెబుతుంటాను' అని అన్నారు.

# వదంతులపై స్పందించే గడువు పెంపు

### లిస్టెడ్ కంపెనీలకు సెబీ వెసులుబాటు.. జూన్ 1 నుంచి అమలు



న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్లో వ్యాపించే వదంతులపై తప్పనిసరిగా స్పందించాల్సిన గడువును క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా పొడిగించింది. దీంతో టాప్%--%100 లిస్టెడ్ కంపెనీలకు వెసులుబాటు లభించింది. వెరసి మార్కెట్లో పుట్టే రూమర్లను ధ్రువ పరచడం, ఖండించడం లేదా స్పష్టతనివ్వడం వంటి చర్యలను తప్పనిసరిగా చేపట్టాలనే నిబంధన అమలుకు మరింత గడువు లభించింది. సెబీ ప్రతిపాదిత ఈ నిబంధనలు తొలుత టాప్ ర్యాంక్‌లోని 100 లిస్టెడ్ కంపెనీలకు అమలుకానున్న సంగతి తెలిసిందే. మార్కెట్ క్యాపిటలైజేషన్(విలువ)రీత్యా అగ్రభాగంలో నిలిచే 100 కంపెనీలు 2024 ఫిబ్రవరి 1 నుంచి రూమర్లపై తప్పనిసరిగా స్పందించాలంటూ సెబీ ఇంతక్రితం గడువు విధించింది. తాజాగా ఈ డెడ్‌లైన్‌ను జూన్ 1వరకూ పొడిగిస్తూ ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ బాటలో మార్కెట్ విలువలో టాప్-250 ర్యాంకు లిస్టెడ్ కంపెనీలకు రూమర్లపై స్పందించాల్సిన నిబంధనలు 2024 డిసెంబర్ 1 నుంచి అమలుకానున్నాయి. నిజానికి 2024 ఆగస్ట్ 1 నుంచి నిబంధనలు అమలు చేయవలసిందిగా టాప్-250 సంస్థలను సెబీ గతంలో ఆదేశించింది. లిస్టెడ్ కంపెనీలు కార్పొరేట్ పాలనను మరింత పటిష్టంగా అమలు చేసే లక్ష్యంతో సెబీ తాజా నిబంధనలకు తెరతీసిన విషయం విదితమే.



# భావోద్వేగాలు

## సంపాదన (తిరుమల శంకర్)

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 4**

శరీరం ఆరోగ్యంగా ఉండడానికి ఎక్కువగా జాగ్రత్తలు తీసుకుంటారు కానీ మానసిక ఆరోగ్యం గురించి ఇప్పుడు చాలా మంది చెప్పడం లేదు. దుఃఖాల నుండి బయట పడడానికి చూస్తున్నాం కాని అసలు దుఃఖం రాకుండా ఉండే జీవన విధానం ఏమిటో తెలుసుకోగలగాలి.

ఒకొక్కప్పుడు మానవులకు

సహజంగా ఉద్రేకాలు కలుగుతుంటాయి. పశువులకు కూడా ఉద్రేకం కలుగుతుంతుంది. రోడ్డుమీద ఉన్న

పశువుకు ఒక్కసారి ఆవేశం వస్తే ఎదురుగా ఎవరు ఉన్నారో చూడకుండా కొమ్ముతో పొడుస్తుంది.

మనిషి కూడా తన ఉద్రేకన్ని నిగ్రహించుకోలేక పశువులా ప్రవర్తిస్తే ఎలా? ఉద్రేకాన్నినిగ్రహించుకోవడం చాలా అవసరం. నిగ్రహం వారంత వారే చేయాలి లేదా పెద్దలైనా నిగ్రహింపజేయాలి. ఆ నిగ్రహం ఎప్పటికైనా శక్తినిస్తుంది. చరకుడే మానసిక రోగాలు రాకుండా ఉండాలంటే ఏం చేయాలి అనేది చెప్తూ, లోభ శోక భయ క్రోధ వేగాన్ నివారయేత్ - అన్నాడు .

**లోభము, శోకము, భయము, క్రోధము**

**ఈ వేగములను నివారించాలి.**

**ఈ మానసికమైన భావాలని**

వేగం వచ్చినప్పుడు నిగ్రహించుకోకపోతే వాని ఆయుష్షు క్షీణిస్తుంది అని చెప్తోంది వైద్యశాస్త్రం.

**ధన సంపాదన**

**ఉత్తమం స్వార్జితం విత్తం**

**మధ్యం పితురార్జితం**

**ఆధామం భ్రాతృ విత్తం**

**స్త్రీ విత్తం అధమాధామమ్.**

స్వయంగా సంపాదించుకున్న ధనము ఉత్తమమైనది. తల్లితండ్రుల నుండి సంక్రమించిన ధనం మధ్యమంగా భావించబడుతుంది. సోదరుల నుండి సంపాదించుకున్న ధనాన్ని ఆధామంగాను, చివరిగా స్త్రీ నుండి పొందిన ధనాన్ని అధమాధమముగాను పరిగణిస్తారు!

**- స్వయం కృషి - సర్వదా శ్రేష్టం**



# వచ్చేనెలలో నథింగ్ ఫోన్ 2ఏ లాంచింగ్...

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ నథింగ్ తన నథింగ్ ఫోన్ 2ఏ వచ్చేనెలాఖరులో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. తొలిసారి మీడియా టెక్ డైమెన్సిటీ 7020 చిప్ సెట్ తో వస్తున్నది. 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ గా అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో 6.7-అంగుళాల ఫుల్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ నథింగ్ ఓఎస్ 2.5 ఔటాఫ్ బాక్స్ వర్షన్‌పై పని చేస్తుంది. డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ తో వస్తుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ ఆల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటుంది. త్వరలో ప్రారంభమయ్యే మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ 2024)లో నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ ఆవిష్కరిస్తారని చెబుతున్నారు. నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ ఫిబ్రవరి 27న ఆవిష్కరించవచ్చునని తెలుస్తున్నది.

# హీరో మోటో స్టార్టప్ అద్భుత ఆవిష్కరణ- ఈ-స్కూటర్ కం ఈ- ఆటో రిక్షా..

వ్యాపార అవసరాలకు ఆటో రిక్షా.. వ్యక్తిగత అవసరాల కోసం ప్రయాణించాలంటే టూ వీలర్‌గా పని చేసే టూ ఇన్ వన్ వాహనం రూపుదిద్దుకున్నది. విద్యుత్ వినియోగ స్కూటర్'ను కేవలం మూడు నిమిషాల్లో ఆటో రిక్షాగా మార్చుకునే కొత్త వెహికల్‌ను హీరో మోటో కార్ప్ ఇటీవల నిర్వహించిన 'హీరో వరల్డ్ ఈవెంట్'లో ఈ స్కూటర్ ట్రక్కును ప్రదర్శించారు. సర్జ్ 32 పేరుతో ఆవిష్కరించిన స్కూటర్ కం ఆటో రిక్షాను స్వయం ఉపాధితో జీవించే వారి అవసరాల కోసం దీన్ని రూపొందించామని హీరో మోటో కార్ప్ పేర్కొంది. మామూలు ఆటో రిక్షాల మాదిరిగానే ఈ త్రీవీలర్ ఆటో రిక్షాలో విండ్ స్క్రీన్, హెడ్ ల్యాంప్, టర్న్ ఇండికేటర్, విండ్ స్క్రీన్ వైఫర్లు ఉంటాయి. ఆటోకు డోర్లు లేకున్నా జిప్‌తో కూడిన సాఫ్ట్ డోర్‌లను ఏర్పాటు చేసుకోవచ్చు.ఈ టూ ఇన్ త్రీ వెహికల్స్‌లో వేర్వేరుగా కెపాసిటీ నిర్ణయించింది హీరో మోటో కార్ప్. త్రీ వీలర్- ఆటో రిక్షాలో 10 కిలోవాట్ల ఇంజిన్, 11 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఫీచర్ జత చేశారు. ఇక స్కూటర్ లో 3కిలోవాట్ల ఇంజిన్ ఉంటే 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ జత చేశారు. 50 కి.మీ గరిష్ట వేగంతో ప్రయాణించే త్రీవీలర్ 500 కిలోల బరువు రవాణా చేయగలదు. టూ వీలర్ వెహికల్ మాత్రం గరిష్టంగా 60 కి.మీ వేగంతో దూసుకెళుతుంది. దీనికి సంబంధించిన వీడియోను ప్రముఖ పారిశ్రామిక వేత్త హర్ష్ గోయెంకా 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)'లో పోస్ట్ చేశారు. ఈ టూ ఇన్ త్రీ వీలర్ కన్వర్టబుల్ వెహికల్ ధర వివరాలు ఇంకా వెల్లడించలేదు.

# నేడు మహేశ్వరం బీ ఆర్ ఎస్ విస్తృతస్థాయి కార్యకల సమావేశం

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి" ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతారని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజవర్గ ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ నెల 6 న ఉదయం 10.00 గంటలకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లేలగుడా(ఎస్ వై ఆర్ గార్డెన్) సామ యాది రెడ్డి గార్డెన్ లో జరిగే సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు,పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోగల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, అభిమానులు హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# సామలను అభినందించిన శంకర్‌రెడ్డి



బాలాపూర్, వార్త మిర్రర్ : బాలపూర్ గ్రాలోని ఆర్ సీ ఐ రోడ్ ఎస్విఆర్ గార్డన్ ఆవరణలో శ్రీ శ్రీ అభయ ఆంజనేయ దేవాలయాన్ని నిర్మించిన సరూర్ నగర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు సామల రంగారెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అభినందించారు. శ్రీ శ్రీ అభయ ఆంజనేయ దేవాలయాన్ని నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం గా చేసిన శ్రీ సామల రంగారెడ్డిని ఆయన శాలువాతో సన్మానించారు.



# మూడవసారి ప్రధానిగా మోడీని ఎన్నుకోవాలి

### చేవెళ్ల నుంచి బిజెపి అభ్యర్థిని గెలిపించాలి.. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### బడంగ్ పేట నుంచి బిజెపి అభ్యర్థికి మెజారిటీ ఇస్తాం.. బిజెపి నేత కొలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని గ్రీన్రిచ్ , రాఘవేందర్ నగర్ లలోని ప్రజలతో బీజేపీ బస్తి ఛలో గావ్ చలో కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రామరాజ్య పాలన ను కొనసాగిస్తున్న ఎన్ డీ ఏ కూటమి ప్రధానీ నరేంద్రమోదీ ని మూడవ సారి గెలిపించాలని కోరారు. మోడీ ని మరోసారి ప్రధాని చేసేందుకు చేవెళ్ల పార్లమెంట్ నుండి బిజెపి అభ్యర్థిని గెలిపించి ఆయనకు బహుమానం గా ఇవ్వాలనీ కోరారు, ప్రజలు చైతన్యం అయి అభివృద్దినీ సాధించాలని ఆన్నారు ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి భారీ మెజారిటీ అందిస్తామన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం బిజెపి మూడవసారి అధికారంలోకి రావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు సిఎచ్ వెంకట రెడ్డి, శ్రీకాంత్, రామ్ రెడ్డి , రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలంతా ఐక్యంగా కుల,మతాలకు అతీతంగా ఉండాలి

### కల్వకోట గ్రామంలో నూతనంగా నిర్మించిన మస్జిద్ ప్రారంభం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 04 : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో నూతనంగా నిర్మించిన శకీన-ఫరీద్ ఏ మస్జిద్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాజీ సర్పంచ్ ఆదే లక్ష్మిరాజం మరియు కటకం భూమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఫ్తీలు మోహిజ్ సాబ్, అక్బర్ సాబ్ మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా కుల,మతాలకు అతీతంగా ఉండాలని మీ చుట్టూ ఉన్న ప్రజలు సుఖంగా ఉన్నప్పుడే మీరు సుఖంగా ఉంటారని మనమంతా మనుషులం. మానవత్వమే మన మతం.మంచి యే మతంలో వున్నాస్వీకరించుదాం. చెడుయే మతంలో వున్నా తిరస్కరించుదాం ఓర్పు, సహనం, శాంతి, క్షమ, దయ మనలో వుంటే మత కలహాలు జరగవు పరస్పర ప్రేమ కోసం కృషి చేద్దాం. హిందూ ముస్లిం భాయీ భాయీ, సహించడమే గొప్ప స్వర్గ ద్వారం అన్నారు. అనంతరం మజీద్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కులమత్యాల అతీతంగా మండలములోని ప్రజలు భారీగా పాల్గొని భోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలం లోని అన్ని గ్రామాల మోలసాబ్ లు, ముస్లిం సోదరులు మరియు మస్జిద్ కమిటీ మోలసాబ్ మోషీన్, సదర్ సాబ్ వజీద్, క్యాషియర్ మతిన్, రైసోద్దిన్, యునూస్, మోహిజ్, మోబిన్ పాషా, గాజిపాషా, హాజిబాయ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల రవి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4.. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్ కు చెందిన వరికుప్పల రవి నియమితులయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని రవికి అందజేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కష్ట పడి పనిచేయాలని రవికి సూచించారు. ఈ సందర్భంగా వరికుప్పల రవి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ లకు కృతజ్ఞతలు అన్నారు.



# సాయి కృప బాలికల హాస్టల్లో భవ్య యాదవ్, వైష్ణవుల, ఆత్మహత్యలపై

## భవ్య యాదవ్ వైష్ణవిల మరణాలపై న్యాయ విచారణ జరిపించాలని హైవేపై ధర్నా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి సాయి కృప బాలికల హాస్టల్ లో ఇద్దరు అమ్మాయిలు ఆత్మహత్య విషయంపై అనేక అనుమానాలు ఉన్నాయని అత్యాచారం చేసి హత్య చేశారేమో అని బంధువుల ఆరోపణ అమ్మాయిల తల్లిదండ్రులు రాకముందే శవాలను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపుకున్న హాస్టల్ వార్డెన్ పై ఆరోపణ వీరి మరణం అనేక అనుమానాలకు దారితీస్తుందని ఏదో కుట్రకోణం ఉన్నట్లు అనుమానంగా ఉందని భువనగిరి హైవే పై ధర్నా నిర్వహించిన యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ భవ్య యాదవ్, వైష్ణవుల మరణాలపై న్యాయ విచారణ జరగాలని డిమాండ్ చేశారు వీరి ఆత్మహత్యలు ఎన్నో అనుమానాలకు తావిస్తుందని అత్యాచారం చేసి హత్య చేశారని అనుమానం ఉందని కలెక్టర్ కలగజేసుకొని సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బాధిత కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు మేకల రాములు యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్ యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు ధర్నాలో పాల్గొన్నారు కోడి భవ్య యాదవ్, వైష్ణవి, కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు హైవేలో ధర్నా చేపట్టిన యాదవ హక్కుల పోరాట సమితి నాయకులను అరెస్టు చేసి భువనగిరి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు



## మేకల రాముల యాదవ్ అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం

## యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్

భవ్యశ్రీ యాదవ్ కుటుంబానికి న్యాయం కొరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ను అక్రమ అరెస్టుకు జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపు నిచ్చిన యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్ అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు





# హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడదాం:కేటీఆర్

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి04:రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే 100 రోజుల తర్వాత బొంద పెడదామని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకున్నప్పటికీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.ఆదివారం మల్లాపూర్ వివెన్నార్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అని బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన పార్టీ అండగా వుంటుందని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు లేదు,రుణమాఫీ ఊసి లేదు,ఉచిత విద్యుత్ దేవుడెరుగు,పింఛన్ల కోసం ఎదురుచూపులు ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని ఆయన ఎద్దేవా చేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలంతా ఏకతాటిపై నిలిచి అభ్యర్థి గెలుపుకు కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం వల్ల రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఎవరు మేలు చేస్తారనే విషయం స్పష్టం చేస్తుందన్నారు.బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు స్కూటర్, ఉన్నత చదువుల కోసం ఫీజును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ బేతి సుభాష్ రెడ్డి,మాజీ ఎంబిసి ఛైర్మెన్ తాడురి శ్రీనివాస్,మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి,కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవి యాదవ్, జేరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,శాంతి సాయిజన్,బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి భద్రారెడ్డి,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ ,ప్రధాన కార్యదర్శులు,ఉద్యమకారులు,మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మృతి చెందిన వంటల లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి నాయకులు సుర్వి రాజు గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని నాగంవారిగూడెం గ్రామానికి చెందిన వంటల లక్ష్మమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో భారతీయ జనతా పార్టీ నాయకులు సుర్వి రాజు గౌడ్ వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ లక్ష్మమ్మ కుమారుడైన వంటల మల్లేష్ యాదవ్ కు 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి భవిష్యత్తులో వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండదండగా ఉంటుందని భరోసా కల్పించారుఈ కార్యక్రమంలో అల్లందేవిచెర్వు బూత్ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంటల గణేష్ యాదవ్, నాగంవారిగూడెం బూత్ ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు సుర్వి లింగస్వామి గౌడ్,సుర్వి వెంకటేష్ గౌడ్ సుర్వి శేఖర్ గౌడ్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# నర్సింగ్ ఆఫీసర్ గా సీలోజు సంధ్య నియామకం



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 04యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని సీలోజు కలమ్మ శ్రీరాములు ల ద్వితీయ కుమార్తె సీలోజు సంధ్య కు గత నెలలో విడుదల చేసిన ఫలితాలలో నర్సింగ్ ఆఫీసర్ గా ఎంపిక కావడం జరిగినది.ఈ ఎంపిక పత్రాలను జనవరి 31 2024 మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో ఎల్బీ స్టేడియంలో 7000 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపిక అయిన వారికి ఎంపిక పత్రాలను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు.ఈ నియామకంలో వలిగొండ మండల కేంద్రానికి చెందిన సీలోజు కలమ్మ శ్రీరాములు ల రెండో కూతురైన సీలోజు సంధ్య నర్సింగ్ ఆఫీసర్ గా ఎంపిక కావడం వల్ల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.వలిగొండ మండల కేంద్రంలోని ఉజ్వల విద్యాసంస్థలలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు చదివి చదువులో మొదటి స్థానంలోనే నిలిచేది గ్రామీణ ప్రాంతమైన వలిగొండలో చదివిన అనంతరం బిఎస్సి నర్సింగ్ చదువు కోసం హైదరాబాదులోని జయ నర్సింగ్ కళాశాలలో చదివి ఉత్తీర్ణులై 2012 నుండి 2015 వరకు యశోద హాస్పిటల్ హైదరాబాదులో స్టాఫ్ నర్స్ గా పని చేసినది. అనంతరం 2015 -18 వరకు అపోలో హాస్పిటల్ లో పనిచేసి అనంతరం నర్సింగ్ ఆఫీసర్ గా ఎన్ ఎచ్ఎం కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగం పొంది రామన్నపేట ఆసుపత్రిలో ఇప్పటివరకు పనిచేస్తూ ఉన్నది.నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందిన సీలోజు సంధ్య మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని ఆమె అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్యశాఖ ఉద్యోగం పొందిన సీలోజు సంధ్య గత పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగం రావడం వల్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అదేవిధంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదములు తెలిపారు.సీలోజు శ్రీరాములు కళమ్మ లకు ముగ్గురు సంతానం ముగ్గురు అమ్మాయిలే మొదటి అమ్మాయి డిగ్రీ చదివినది రెండో అమ్మాయి బీఎస్సీ నర్సింగ్ చదివి ఇప్పటివరకు కాంట్రాక్టు నర్సింగ్ ఆఫీసర్ గా పని చేసినది గత జనవరిలో ప్రకటించిన నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలలో నర్సింగ్ ఆఫీసర్ పొందినది. మూడో అమ్మాయి డిగ్రీ చదివి ఎండోమెంట్ ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నది.మీరు ముగ్గురు అక్కచెల్లెళ్లు వీరు ముగ్గురు అమ్మాయిలు అయినా తల్లిదండ్రులకు ఇద్దరమ్మాయిలు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావడం వారికి ఆనందానికి అవధులు లేవు,సీలోజు కలమ్మ శ్రీరాములు గతంలో కలమ్మ వలిగొండ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా సేవలందించినది. అదేవిధంగా సీలోజు శ్రీరాములు గతంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులుగా మండల పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. అమ్మాయిలు అయినా అబ్బాయిల తో సమానమై వారు గ్రామీణ ప్రాంతంలో విద్యను అభ్యసించి వారి తల్లిదండ్రులకు గ్రామానికి మండలానికి ఆదర్శంగా నిలిచారు. మంచిగా చదివి ఉద్యోగం సంపాదిస్తే తల్లిదండ్రులకు పుట్టిన ఊరు పేరు చదివిన చదువుకు సార్ధకత ఉంటుందని వారు అన్నారు.మా అమ్మాయిల లాగే అందరూ మంచిగా చదివి ఉద్యోగం సంపాదిస్తే తల్లిదండ్రులకు సంతోషం కలుగుతుందని వారు అన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు- నలుపరాజు స్వామి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండలంసర్వేల్ గ్రామనికి చెందిన వీరమల్ల సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి 10 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు నలపరాజు స్వామి. అలాగే బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వేణుముల శంకర్ రెడ్డి 50కేజీ బియం సహాయం చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు ఏ అపద వచ్చిన పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల రవి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4.. సికింద్రాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మాణికేశ్వరి నగర్ కు చెందిన యువ నాయకుడు వరికుప్పల రవి నియమితులయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని రవికి అందజేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చురుకుగా పనిచేయాలని పార్టీ బలోపేతానికి సైనికుడల పని చేయాలని రవికి సూచించారు. ఈ సందర్భంగా వరికుప్పల రవి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు పదవి రావడానికి అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ కృషి చేశారని వారికి కృతజ్ఞతలు అన్నారు.

## భారతరత్నఎల్ కే అద్వానికి ప్రకటించడం హర్షనీయం ఉప సర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 04యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రములోని గ్రామ ఉపసర్పంచ్ మైసోల్ల మచ్చగిరి మీడియాతో మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యులు లాల్ కృష్ణ అద్వానీకి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షనీయ విషయమని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గ్రామ ఉపసర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి హర్షం వ్యక్తం చేశారు.ప్రజా జీవితంలో పారదర్శకత జవాబుదారితనం రాజకీయ విలువలకు కట్టుబడి దశాబ్దాలుగా దేశ పౌరసత్వం సంస్కృతికి బాధ్యతతో నిర్వర్తించిన కృషివలుడు అలుపెరుగని రాజకీయ యోధుడు లాల్ కృష్ణ అద్వానీ అని ఆయన అన్నారు.భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో కోట్లాదిమంది భారత దేశ ప్రజలలో తాను కూడా ఒకడిని కావడం తనకెంతో గర్వముగా ఉన్నదని దేశానికి ఆయన చేసిన సేవలు గురించి మైసొల్ల మత్స్యగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టౌన్ హల్ ను సీజ్ చేసిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా టెండర్




వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధిబీ ఫిబ్రవరి 4:పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఎదుట గల టౌన్ హల్ కళా భవన్ లో ప్పంద నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనంద్ భవన్ హెూటల్ ను ఆదివారం తెల్లవారు జామున మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెల్లవారుజామున 5 గంటలకు మున్సిపల్ అధికారులు టౌన్ హాల్ కు చేరుకొని అందులో పని చేస్తున్న సిబ్బందిని బయటకు పంపి సీజ్ చేస్తునట్లు తెలిపారునిబంధనలు విరుద్ధంగా టెండర్ దక్కించుకున్న నాటి నుండే నిర్వాహకులు వారి నిర్వహణ తీరుపై అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు ఈ క్రమంలోనే ఆనంద్ భవన్ హెూటల్ ను సీజ్ చేయడం జగిత్యాల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది



## కుమ్మర్లు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం.... లాలాపేట్ కుమ్మర సహకార సంఘం అధ్యక్షులు ఉప్పలంచి రామకృష్ణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4... సంక్షేమం, అభివృద్ధి చెందాలంటే కుమ్మర్లు అందరు ఐక్యంగా ఉండాలని లాలాపేట్ కుమ్మర సహకార సంఘం అధ్యక్షులు ఉప్పలంచి రామకృష్ణ ప్రధాన కార్యదర్శి ఉప్పలంచి బాలరాజ్ పేర్కొన్నారు. లాలాపేట్ కుమ్మర సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఎలాంటి పథకాలు అందాలన్నా కులస్తులందరూ ఐక్యమత్యంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లాలాపేట్ కుమ్మర సహకార సంఘం ఉపాధ్యక్షులు ఉప్పలంచి నాగయ్య, సలహాదారులు కుందన్ పల్లి వెంకటేష్, సహాయ కార్యదర్శి దాసరం మోహన్ కుమార్ కోశాధికారి ఉప్పలంచి రాజశేఖర్, కార్యనిర్వహకులు దేవరుప్పల వెంకటేష్, దుబ్బాక ఆంజనేయులు, మల్లి కంటి వీరన్న, దుబ్బాక వెంకటేష్, రాజరత్నం, ఖమ్మంపాటి ప్రసాద్ తో పాటు కులస్తులు పాల్గొన్నారు.



## తాగునీటి అవసరాలకై నీటిని విడుదల చేయడం హర్షనీయం

మిర్యాలగూడ ,ఫిబ్రవరి:- 4 (వార్త మిర్రర్) వచ్చే వేసవిలో తాగినీటికి ఇబ్బందులు రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని సాగర్ నుండి నీటిని ఎడమ కాల్వ ద్వారా విడుదల చేయించడం అర్షణీయమని పిసిసి నెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి అని అన్నారు. తెలిపారు. ఈ సంవత్సరంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల వర్షాలు లేక గ్రామాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు, బోరుబావులు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటికై ప్రాంత ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతుంటే ఈ సమస్యను వెంటనే స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉత్తంకుమార్ రెడ్డి మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి నీటి విడుదల చేయించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం రైతుల కోసం రైతుల శ్రేయస్సు కోసం పాటు పడుతుందని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు అవుతాయని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిమర్రి నరసింహారావు ,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ,ఓబీసీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్ ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎస్కే ఇమ్రాన్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## అపరిచితుల వక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్ ,కోహెడ అక్కన్నపేట్ మండలాలలోని ప్రజలు అపరిచిత వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ కిరణ్ సూచించారు. ఎవరైనా అపరిచితులు, అనుమానాస్పదంగా కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు .దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ,ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచామని,అనుమానితులను ఆధునిక టెక్నాలజీ పాపిలాన్ సాఫ్ట్వేర్ సహాయంతో తనిఖీ చేస్తున్నామని పగలు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ విస్తృతం చేసినట్లు తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు.



## జాతీయ సీనియర్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం సాధించిన లా విద్యార్థివెంకట్ అభిరామ్

ఎల్బీనగర్ , ఫిబ్రవరి ,4వనస్థలిపురం ప్రాంతానికి చెందిన లా విద్యార్థి ఎన్. వెంకట అభిరామ్ రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ సీనియర్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం సాధించి తమ సత్తాను చాటారు. సీనియర్ న్యాయవాది ఎన్వి రమణ కుమారుడు వెంకట్ అభిరామును బంగారు పతకం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ మెట్రోపాలిటన్ కోర్టులో జడ్జి సల్మా ఫాతిమా తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు వెంకట్ అభిరామును శాలువాతో ఘనంగా సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశీర్వదించారు. న్యాయవాద విద్యార్థిగా కొనసాగుతూ టైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించడం ఎంతో అభినందనీయమని జడ్జి సల్మా ఫాతిమా అభినందించారు. వెంకట్ అభిరామ్ తో పాటు సీనియర్ న్యాయవాది వృత్తిలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూ నిష్పక్షపాతంగా పేద వర్గాలకు చెందిన వారికి నిస్వార్థ సేవలు అందిస్తున్న వెంకట్ రమణను జడ్జి అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్, సత్యనారాయణ, న్యాయవాదులు వంశీకృష్ణ, రామ్మోహన్ ,శివ ,ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవి ఇవ్వాలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బీసీ సామజిక వర్గానికి చెందిన (రజక ) రాచకొండ రమేష్ (40). గత 20 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు చేసి , వివిధ పదవులలో పని చేశారు. 2000 సంవత్సరం నుండి క్రియశిల రాజకీయ లోకి ప్రవేశించి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం లకు ఆకర్సించి, ఇదేశానికి సేవలు అందిచ్చినా మాజీ ప్రధాన మంత్రులు పండిట్ జవహర్ లాల్ నెహ్రు, ఇందిర గాంధీ వారి స్ఫూర్తి తో కాంగ్రెస్ పార్టీ సిద్ద %శీ%తాలకు కట్టుబడి తన వంతు పాత్ర గా పార్టీ ఎదుగుదల కు ఎంతగానో కృషి చేశారు.. 2001 నుండి 2008.8 సవంత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయినా "కాంగ్రెస్ సేవాదళ్ " మండల చీఫ్ ఆర్గనైజర్ గా పని చేసి మండలం లోని అనేక గ్రామాలలో పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తలను ఎంతోమంది ని తయారు చేశారు. అప్పటి కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, కనుకుల జనార్దన్ రెడ్డి కి దగ్గరాయడు. 2009 నుండి 2016.6 సంవత్సరలుగా యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయి ఆ నాటి తెలంగాణ ఉద్యమం లో కూడా కీలకంగా పని చేసి ఎంతోమంది యూవకులను తయారు చేసి యూత్ కాంగ్రెస్ లో కీలక పాత్ర పోషించినాడు. 2016 నుండి 2020.4 సంవత్సరం లుగా మునుగోడు నియోజకవర్గ యాత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయి. రాహుల్ గాంధీ నిర్వహి%శీ%చిన్న ఎన్నికల పద్దతిలో గెలుపొందారు . నియోజకవర్గం లోని ఆరు మండలం లోని ప్రధమ శ్రేయిని నాయకులకు ఎంతగొనో దగ్గరాయడు. 2014 శాసన సభ, 2018 శాసన సభ ఎన్నికలు కూడా తమకు అప్పగించిన బూత్ లో కూడా సమర్ధంతగా పనిచేసి తన కంటూ ఒక ప్రతేక్య గుర్తింపు తెచ్చుకున్నాడు. 2019 సంవత్సరం లో జరిగిన గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల్లో నారాయణపూర్ మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తన స్వంత మేన బావమరిది ఉప్పల లింగస్వామి టికెట్ ఇప్పించి సర్పంచ్ గా గెలుపు కు ఎంతగోనూ కృషి చేసాడు. 2020 సంవత్సరం లో జరిగిన ప్రాథమిక సహకార సంఘము ఎన్నికల్లో తన బావమరిది ఉప్పల కృష్ణ డైరెక్టర్ గా దగ్గరుండి గెలిపించడు.క్రమశిక్షణ గల కార్యకర్తల గా గత 20 సంవత్సరం లు గా పని చేసిన నాకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పనిచేసే, మండలం లో ని అన్ని గ్రామాలలో మంచి సంబంధాలు ఉన్నాయి. నిత్యం మండల కేంద్రం లో ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, అందరిని కలుపుకొని రానున్న మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు నకు కృషి చేస్తాను.మండలం లోని రజక కమ్యూనిటీ కి చెందిన అన్ని గ్రామాలలో కూడా కాంగ్రెస్ పార్టీ వైపు మెజారిటీ ఉన్నారు. కావున పార్టీ జిల్లా నాయకత్వం, మరియు రాష్ట్ర నాయకత్వం అలోచించి మంచి నిర్ణయం తీసుకోవాల్సిందగా కోరుకుంటున్నాను..రాచకొండ రమేష్ బాబునారాయణపూర్ మండలంయాదాద్రి భువనగిరి .



## గుత్తా సుఖేందర్ రెడ్డి కి జ్ఞాపిక బహుమానం గా అందజేసిన అభిమానులు

చిట్యాల వార్తా మిర్రర్:తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జ్ఞాపికను అందజేసిన బిఆర్ఎస్ నాయకులుఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాలువాలతో సన్మానించిన గుత్తా అభిమానులు, గుత్తా యువసేన నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నేత బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, బి ఆర్ యస్ యువజన నాయకులు పాకాల దినేష్ తో కలిసి తన ఫోటో జ్ఞాపికను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బహుమానంగా అందజేసి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా నిండు నూరేళ్లు కలకాలం ఆనందంగా ఉండాలని కొరుకున్నరు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, సైదులు సీనియర్ నాయకులు రూపని యాదయ్య,రూపనీ బిక్షం, జన్నపాల శ్రీను, రూపానీ లక్ష్మయ్య, రుపని నరసింహ,బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తేజానికి 50 కిలోల అటుకులు విరాళం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 4రాయికల్ మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా వారికి ఉత్తేజం అల్పాహారానికై ఇదే గ్రామానికి చెందిన ప్రస్తుతం జగిత్యాలలో వుంటున్న పూర్వ విద్యార్థి శ్రీగద్దె గంగాధర్ మొదటి విడతగా 30 కిలోల అకోల అటుకులను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ కు విరాళంగా అందజేశారు. తర్వాత మరో 20 కిలోల అటుకులు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాత శ్రీ గద్దె గంగాధర్ ను, ప్రోత్సహించిన పాఠశాల హిందీ పండిట్ వేల్పుల స్వామి యాదవ్ లను అభినందించారు.



## బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు

చండూర్,వార్త మిర్రర్ :నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ చండూరు మండల అధ్యక్షులు నల్లగంటి మల్లేష్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి యువకులు పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా చండూరు మండల అధ్యక్షులు నల్లగంటి మల్లేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదల కోసం బహుజన్ సమాజ్ పార్టీ పనిచేస్తుందని యువకులకు సందేశం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా రానున్న బహుజన రాజ్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కడారి సైదులు, నాయకులు కాటేపాక శంకర్, ఇరిగి దేవేందర్, ఇరిగి శ్రీకాంత్, నల్లగంటి మని, నల్లగంటి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత అంతటి.పారిజాత నర్సింహ గౌడ్

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ ఎమ్మెల్యే వేముల.వీరేశం కోరిక మేరకు వెలిమినేడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు సభ్యులు మేడి.మల్లేష్-వరమ్మ తండ్రి పార్టీ నాయకులు మేడి.రాములు అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసి వారిని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి.పారిజాత నర్సింహ గౌడ్ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి చిరగొని.శ్రీశైలం, సర్పంచ్ దేశబోయిన. మల్లమ్మ, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మంకాల.లింగయ్య,కాటం.సత్తయ్య, గోలి.మహేష్,దేశబోయిన. మల్లేష్,శంకర్ రెడ్డి,మేడి. రాములు,చెరుకు.నాగరాజు, చెరుకు. నరేష్, వీరమల్ల. మల్లేష్, మంకాల. లింగస్వామి ,మేడి. రాజు, చిరగొని .శ్రీను,దొండ.యాదయ్య, గుర్రం.జంగయ్య, వరి కుప్పల ప్రదీప్ ,పల్లె.యాదగిరి ,బైకాని. స్వామి,తదితరులు పాల్గొన్నారు.



## 17వ వార్షికోత్సవంలో పాల్గొన్న భీమ్ భరత్

నవాబు పేట్ ఫిబ్రవరి 04 వార్త మిర్రర్నవాబుపేట్ మండలంలోని వెంకటాపురం తండాలో గో ధర్మ పరిరక్షకుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ అన్నారు. శ్రీ జగదాంబ భవాని జగద్గురు సేవాలాల్ మహారాజ్ 17వ వార్షికోత్సవానికి భరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సంత్ సేవాలాల్ మహారాజ్ ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, మల్లేశం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 4... తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని అధ్యక్షులు బ్రహ్మాజీ ప్రకటించారు. తార్నాక డివిజన్ నూతన కమిటీని అధ్యక్షులు నేతికార్ బ్రహ్మాజీ ఆదివారం ప్రకటించగా నియామకపు పత్రాలను సికింద్రాబాద్ కంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్ నాథ్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రొద్ద మహేష్ కుమార్, దొడ్ల పవన్ కుమార్, ఇ. సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కూరెల్లి అనిల్ కుమార్ గౌడ్, కార్యదర్శులుగా తిరుపతి లాల్.డి. రాజేంద్ర ప్రసాద్, జి. శ్రీనివాస్, కొండం వెంకటేష్ ముదిరాజ్, లూథర్ లీ. ఎ. అశోక్, ఎండి. అబ్దుల్ నయిమ్. సంయుక్త కార్యదర్శులుగా దాసరి మోహన్, అనగందుల కృష్ణ, నాచెపల్లి విషాల్, బచ్చాల గోపాల్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంచి నర్సింగ్ రావు, కూరెల్లి బాల్ రాజ్ గౌడ్, జకరి కుమార్, పోలంపల్లి నరేష్, బండారి ప్రదీప్, దండారి సంజయ్, బండారి సంజీవ, సంజయ్, కోషాదికారి ఎర్ర రాజు తదితరులను నియమించారు.



## పలుమార్లు,అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి పోయిన పట్టించుకోవట్లేదని గ్రామస్తుల ఆవేదన

### సత్వరమే న్యాయం

### కావాలని చూస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

### ఈథానాయిల్ ప్యాక్టరీ ఆవరణలో బోరు

### పనులను అడ్డుకున్న ఆయా గ్రామాల ప్రజలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామ చివరలో గల ఈథానాయిల్ ప్యాక్టరీ పనుల నిమిత్తం బోర్ వేసే క్రమంలో గుగ్గిళ్ల తిమ్మాయపల్లి గ్రామ ప్రజలు పెద్దఎత్తున చేరుకొని పనులను అడ్డుకున్నారు.ప్యాక్టరీ యజమానులు మాట్లాడుతూ మాకు అన్ని అనుమతులు ఉన్నాయి ఎలా అడ్డుకుంటారు,అని ప్యాక్టరీ వారితో గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. గ్రామస్తులు అడ్డుకోగా బోరు పనులను అడ్డుకొన్నారు. పోలీసులు సంఘన స్థలానికి చేరుకోగా పోలీసులు గ్రామస్తులకు సద్ది చెప్పడంతో అక్కడ నుండి ఆయా గ్రామాల ప్రజలు వెళ్లిపోయారు.గ్రామస్తులు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తిసుకొని పోయిన ఎలాంటి స్పందన కనబడకపోవడంతో కావున వారం రోజుల సమయం కావలని గ్రామస్తులు కోరారు.వారి అభిప్రాయం మేరకు వారం రోజులలో సమాచారాన్ని అందజేస్తామని గ్రామస్తులు తెలిపారు.ప్యాక్టరీ పడితే మాకు సావే దిక్కు అని గ్రామస్తులు అంటున్నారు.




## విద్యతోనే సామాన్యుడు కూడా శక్తివంతుడు కావచ్చు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 4యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్వాపూర్ కస్తూర్బా విద్యాలయంలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు,విద్యతోనే సమాజంలో గౌరవం,ముందడుగు సాధ్యం.శాస్త్రీయ ప్రణాళిక పునశ్చరణతో పరీక్షల్లో విజయంసైకాలజిస్ట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ 10వ తరగతి విద్యార్థులకై రాష్ట్రవ్యాప్త,మూడు నెలల ప్రేరణ కార్యక్రమంలో ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు,అలవాట్లు ప్రవర్తనలతో ఉన్న సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునని,విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని,శాస్త్రీయ ప్రణాళిక పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని,విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలని డాక్టర్ అశోక్ పరికిపండ్ల అన్నారు.ఆదివారం రోజున కస్తూర్బా విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ వహీదా సుల్తానాఅధ్యక్షతన,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం,ఐఏఎస్ ఆదేశాల మేరకు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్రవ్యాప్త ప్రేరణ కార్యక్రమంలో మాట్లాడారు.ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినంద నియమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే నే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్టసంఘం సహకారంతో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని,వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలోసంప్రదించాలనితెలిపారు.విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు,చదువుకునే పద్ధతులు,జ్ఞాపకశక్తి మెలకువలు,టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం యూనియన్ నాయకులు కట్టా శేఖర్, ఉపాధ్యాయ బృందం సువర్ణ రజిత లతోపాటు విద్యార్తి నులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1988-89, 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం చిట్యాల శివారులోని రంగస్థలం హోటల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వారు 80 మందికి పైగా ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. గతంలో 2022లో మొదటిసారి ఇలాంటి సమావేశం జరుపుకోగా, తిరిగి రెండు సంవత్సరాలకే మరల నేడు జరుపుకోవడంతో పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఆటల పోటీలో విజేతలైన వెంకటలక్ష్మి, శోభలకు మొదటి బహుమతిని గంజి వెంకటేశం, ద్వితీయ బహుమతిని సిరిగిరి దశరథరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరుమర్తి యాదయ్య, జడల మల్లేశం, పొత్కనూరి మధు, జిల్లా గోవర్ధన్, సోమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామలింగం, మల్లికార్జున్ రెడ్డి, పల్లె వెంకన్న, దాడి అరుణ, ఏళ్ల వెంకన్న, వరలక్ష్మి, హేమ, రామకృష్ణ, రమ, శ్యామల, రమాకాంత్ పాల్గొన్నారు.



## ఎల్. కె. అద్వానికి భారతరత్న ప్రకటించడం హర్షినీయం

## హర్షం వ్యక్తం చేసిన టెలికం బోర్డు మెంబర్ దంతూరి సత్తయ్య గౌడ్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 04



మాజీ ఉప ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యులు లాల్ కృష్ణ అద్వానీకి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా టెలికం బోర్డు అడ్వైజరీ మెంబర్ దంతూరి సత్తయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా జీవితంలో పారదర్శకత జవాబుదారి తనం రాజకీయ విలువలకు కట్టుబడి దశాబ్దాలుగా దేశ పౌరసత్వం సంస్కృతికి బాధ్యతతో నిర్వర్తించిన కృషివలుడు అలుపెరుగని రాజకీయ యోధుడు లాల్ కృష్ణ అద్వానీ అని ఆయన అన్నారు.భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో కోట్లాదిమంది భారత దేశ ప్రజలలో తాను కూడా ఒకడిని కావడం తనకెంతో గర్వముగా ఉన్నదని దేశానికి ఆయన చేసిన సేవలు గురించి దంతూరి సత్తయ్య గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## హయత్ నగర్ 1 డిపో టీ.ఎం.యూ నేతలు(ఐ.ఎన్.టీ యు.సీ) లో చేరిక

## కండువా కప్పి ఐ.ఎన్.టి.యు.సి లోకి ఆహ్వానించిన కొమరవెల్లి రాజిరెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిహయత్ నగర్ 1 డిపో ఐ.ఎన్.టి.యు.సి జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ కొమరవెల్లి రాజిరెడ్డి సమక్షంలో (టీ.ఎం.యూ) ఆర్టిసి యూనియన్ నేతలు ఐ.ఎన్.టి.యూ.సీ లో చేరారు చేరిన వారిలో భాగ్య నాయక్. శివకుమార్. కృష్ణ. కే రంగనాథ్ రెడ్డి. విజయ. వీరిని యూనియన్ కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన కొమరవెల్లి రాజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తుందని కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీలు ప్రభుత్వం అమలుపరుస్తుందని త్వరలో ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికలు జరుగుతాయని నమ్మకం ఉందని తెలిపారు కొమరవెల్లి రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు నేతికార్ శ్రీనివాస్, ఆర్ చక్రపాణి, బి.ఎస్.ఎస్ రెడ్డి ,ఏ.సి లింగయ్య ,డి ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## చట్టపరిజ్ఞానాన్ని పెంచే డైరి కెవిపిఎస్ ప్రచురించడం అభినందనీయం ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4:-( వార్త మిర్రర్) చట్టంలోని అనేక విషయాలు తెలిసే విధంగా, దళితులకు సంబంధించి చట్టాలు, జీఓ గురించి జ్ఞానం పెరిగే విధంగా డైరీ తీసుకువచ్చిన కెవిపిఎస్ కి అభినందనలు అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయన డైరీని ఆవిష్కరించారు.అనంతరం కేవిపీస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు మాట్లాడుతు దళితులకు రెండెకరాల స్మశాన వాటిక కోసం పోరాటం చేసి జీవో నెంబర్ 1235 జీవో సాధించిన ఘనతని ఆయనకు గుర్తు చేశారు. దళితుల సమస్యల పట్ల అనేక పోరాటాలు చేసి వాటి విజయ దిశగా పనిచేసిన సంఘం కెవిపిఎస్ అని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, కొడిరెక్క రాధిక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టీ.అర్జున్ ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదుగుల శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దైదా దేవయ్య , బోలెంపల్లి రవి, బొంగారాల ఎల్లయ్య, బొంగారాల మట్టయ్య, దున్న అచ్చలు సీనియర్ పాత్రికేయులు ఖాజా హమీదుద్దీన్, కె.నాగాచారి, మంద సైదులు, రంగా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమ సంఘం క్యాలెండరు అవిష్కరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి04 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు కురుమ ప్రధాన కార్యదర్శి బండ శివాజి కురుమ ఉపాధ్యక్షులు మజ్జిగ మల్లయ్య కురుమ కోశాధికారి కంబాలపల్లి మల్లయ్య కార్యదర్శి మజ్జిగ బీరయ్య కార్యవర్గ సభ్యులు కాసారబోయిన సత్తయ్య మల్ల బీరయ్య గవ్వల ఐలయ్య కోరే నర్సయ్య కురుమ సంఘం నాయకులు కోరే మల్లేష్ ఒగ్గుకళాకారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోరే అశోక్ కోరే వెంకన్న కోరే లక్ష్మన్ కోరే సోమరాజు ( చింటు ) తదితరులు పాల్గొన్నారు .

## గీతా కార్మికులకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి

### ప్రభుత్వ భూముల్లో తాటి ఈత చెట్ల వనాలు పెంచాలి

### తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ గౌడ్



రాత్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి, అన్నారు బద్దం ధనుంజయ గౌడ్ కళ్ళు గీయడానికి తాటి చెట్టు ఎక్కి మరణించి, గాయపడిన, గీతా కార్మికులకు నిబంధనలు సడలించాలని కోరారు డాక్టర్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, ప్రతి కల్లుగీత కార్మికునికి మోటార్ సైకిల్ ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేయాలని, కోరారు, గీత కార్మికుల కొరకు ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత, చెట్ల వనాలను పెంచాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ గౌడ్

## గ్రూప్ ఫోర్ ఎగ్జామ్ ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం అందజేసిన టీడీఎస్ఎఫ్ అధ్యక్షులు విజయ్ నాయక్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4... గత టిఎస్ పిఎస్ సి బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 4 ఎగ్జామ్ ను రద్దుచేసి మళ్లీ నిర్వహించేలా చూడాలని టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మరియు ఐటీ మంత్రి శ్రీధర్ బాబును లను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింద. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వ హించిన పరీక్షలో బయోమెట్రిక్ విధానం పాటిం చకపోవడం, 963 ఓఎం ఆర్ షీట్లు ఎక్కువ రావడం, ఓఎంఆర్ షీట్ మీద ఫోటో ఐడెంటిటీ రాకపోవడం, గత టీఎస్పీఎస్సీ లో జరిగిన ఎగ్జామ్స్ అన్ని పారదర్శకంగా జరగకపోవడం కావున టీఎస్పీఎస్సీ బోర్డు వెంటనే రద్దుచేసి గ్రూప్ 4 పరీక్షలను నీ రీకండక్ట్ చేయాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరించడం జరిగిందన్నారు.



## పూలే స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి ల వాటా సాధించాలి

వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 4 భారతదేశంలో మెజార్టీ ప్రజలైన శూద్రుల హక్కుల కోసం త్యాగపూరిత పోరాటం చేసిన బహుజన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి ల వాటా సాధించాలని ఆల్ ఇండియా ఓబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. చట్టసభల్లో బి.సి వాటా సాధించడం కోసం తలపెట్టిన మహా పాదయాత్ర విజయవంతం చేయడం కోసం మూడవ రోజు సాగుతున్న సన్నాహక యాత్రలో భాగంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలో వివిధ బి.సి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాలర్పించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో మేమంతమందిమో మాకంత వాటా కావాలని పోరాటం చేస్తున్న బి.సి లు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలిగి అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో వాటాతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. వంద కులాలుగా, వంద సంఘాలుగా, వంద ప్రాంతాల్లో విడిపోయిన బి.సి ప్రజలను మహా పాదయాత్ర ద్వారా ఐక్యం చేసి చట్టసభల్లో బి.సి ల వాటా సాధిస్తామని అన్నారు. చట్టసభల్లో బి.సి వాటా సాధించాడం కోసం త్వరలో చేపట్టనున్న మహా పాదయాత్రలో బి.సి లతోపాటు వివిధ సామాజిక సంఘాలు, ప్రగతిశీల వాదులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ను మహబూబ్ నగర్ జిల్లా బహుజన వీరుడు సాయన్న వద్ద ప్రారంభం కానుందని చెప్పారు.ఈ పాదయాత్ర బహుజన ఉద్యమం సాగించిన భువనగిరి జిల్లా బెల్లి లలితక్క మారోజు వీరన్న, శ్రీకాంతాచారి లాంటి అమరవీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి ల వాటా సాధించాలని అన్నారు. చట్టసభల్లో వాటా కోసం జరిగే మహా పాదయాత్రలో విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, ఐక్య ఉద్యమాల ద్వారా మహిళా బిల్లులో బి.సి వాటా సాధిస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని రాజు, కలిమెల నర్సింహ్మా, బుంగ యాదయ్య బొడ్డుపెల్లి మైసయ్య, గడ్డమీది రమేశ్ గౌడ్ , గనగాని నర్సింహ్మా, సజ్జనం మనోహర్, తదితరులు స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చి పాదయాత్రకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబిసి వైయస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, నాయకులు చాపర్థి కుమార్ గాడ్గే, ఏటిగడ్డ అరుణక్క, సూరారపు రమారెడ్డి కూసంపల్లి సోమనర్సయ్య , లక్ష్మయ్య, బొడ్డుపల్లి సతీశ్ ,వెంకన్న ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు మరియు క్రీడోత్సవాలకు విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మరియు క్రీడోత్సవాలకు...భూమండ్ల శ్రీకాంత్ ( విఘ్నేశ్వర స్టీల్ %డ%సిమెంట్ ముటకొండూరు) -11,116/- రూ,,లుబీకురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహ కురుమ(ఆలేరు) -11,116/- రూ,,లుబీబిజెపి జిల్లా నాయకులు కర్రే పాండు (యదగిరిగుట్ట) -11,116/- లుబీ నాతి క్రిష్ణమూర్తి (పీఈటీ) -10,116/- రూ,,లుబీకాటేపల్లి మాజీ సర్పంచ్,ఎంపీటీసీ పచ్చిమట్ల మదార్ గౌడ్ - 5116/- రూ,,లుబీసుదగాని అనిల్ స్వామి (కాటేపల్లి) -5116/- రూ,,లుబీ ఎండీ ఖలీమొద్దిన్ (టీచర్ భువనగిరి)-5116/- రూ,,లుబీఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ యూత్ సభ్యులు దిగోజు శ్రీనివాసచారీ, మొలుగూరి రాజు,తొండల అనిల్ కుమార్, కోరే మహేష్, పంజాల రాజు, నాతి వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థిగా ఓయూ గర్వించేలా బాధ్యతలను నిర్వహిస్తాను.... త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

## ఓయూ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా ఇంద్రసేనారెడ్డికి సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4... పూర్వ విద్యార్థిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం గర్వించేలా నూతన బాధ్యతలను నిర్వర్తిస్తానని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. దూరవిద్యాకేంద్రం ఆడిటోరియంలో ఉస్మానియా ఫౌండేషన్, ఉస్మానియా పూర్వవిద్యార్థుల సంఘం సంయుక్తంగా ఓయూ ఆయనను ఘనంగా సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా పూర్వవిద్యార్థులంతా ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. తన వంతుగా ఓయూ పురోభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. ఇటీవలి కాలంలో ఓయూలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించిన ఆయన... ఉస్మానియా ఫౌండేషన్, పూర్వవిద్యార్థుల సంఘం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారిన గౌరవించుకోవాలని సూచించారు. ఫలితంగా ఓయూకు ఆయా రంగాల్లో మరింత రీచ్ పెరుగుతుందని వివరించారు. ఉస్మానియన్లు త్రిపురను సందర్శించి తన ఆతిథ్యాన్ని స్వీకరించాలని కోరారు. అంతకు ముందు ఉస్మానియా ఫౌండేషన్, పూర్వవిద్యార్థుల సంఘం తరఫున గౌరవ ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఉస్మానియాలో గత రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఓయూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్ వివరించారు. 21పాయింట్ అజెండాలో భాగంగా తీసుకున్న ప్రతి కార్యక్రమాన్ని పూర్తి చేసిన విషయాన్ని వెల్లడించారు. ప్రవాస ఉస్మానియన్ల సూచనతో సెక్షన్ 8 కంపెనీ కింద ఉస్మానియా ఫౌండేషన్ ఏర్పాటు చేశామని... ఫలితంగా విదేశీ నిధులను సైతం సజావుగా పొందేందుకు వీలుకల్పించామని అన్నారు. పూర్వ విద్యార్థిగా ఓయూ అభివృద్ధికి తోడ్పాటునందించాలని రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి విజ్ఞప్తి చేశారు.విద్యార్థి నాయకుడిగా ఓయూలో ప్రస్తానం ప్రారంభించిన ఇంద్రసేనారెడ్డి రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవిలో వన్నె తీసుకురావాలని పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధులు శ్యాంమోహన్, డాక్టర్ విజయ్, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా పౌండేషన్, పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా హర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

### గతంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే

### దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 6 వరకే

### అడ్డగూడూరు మండల బిజెపి ఉపాధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్



అడ్డగూడూరు ఫిబ్రవరి 4( వార్త మిర్రర్ న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు 01/11/2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులు అయినవారు విధిగా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని బిజెపి అడ్డగూడూరు మండల ఉపాధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అడ్డగూడూరు తాహశీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి. 06. 2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, ఇట్టి దరఖాస్తు కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, లతో గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేయించుకుని తాహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు..




## ఎస్ఐ ని సన్మానించిన క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి.04 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టెకులసోమవారం గ్రామానికి చెందిన క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ డి మహేందర్ లాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కే రాకేష్ కె నాగరాజు ఎం నాగరాజు ఎన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండ ఎస్ఐ ని సన్మానించిన అరూరు గ్రామస్తులు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 4

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ ను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బండారు నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కనకాచారి.మాజీ సర్పంచ్ చెమ్మయ్య, జినుకల మల్లేశం,హై స్కూల్ చైర్మన్ కసిర బోయిన నరసింహ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ వార్డు మెంబర్లకు సన్మానం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల పదవి విరమణ సందర్భంగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి కి వార్డు మెంబర్లు కొమ్ము రాజు వెంకన్న శ్రీహరి అండాలు లావణ్య రెడ్డి ఉషమ్మ లకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాజీ ఎంపీటీసీ మేడి లక్ష్మికి బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్ నరేందర్ రెడ్డి సురేందర్ కి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ రెడ్డి నాగయ్య అశోక్ రెడ్డి నాయకులు దండు నవీన్ ముదిరాజ్ రామలక్ష్మయ్య శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి మహేందర్ రెడ్డి శేఖర్ నరేష్ అర్జున్ శ్రీశైలం యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇటీవల మృతి చెందిన శాగంటి లింగం గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెల్పిన

### ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో ఆత్మీయ సోదరులు సినీయర్ లీడర్ శాగంటి లింగం గౌడ్ ఇటీవల పరమదించడం జరిగింది.ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియచేసి, వారి కుటుంబ సభ్యులను ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ మరియు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించినారు.

## ట్రాక్టర్ డీకొని కూరపాటి జానకమ్మ మృతి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04 : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ట్రాక్టర్ ఢీకొని కూరపాటి జానకమ్మ (60) మృతి.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీ నర్సింహా స్వామి ఫంక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04 : నేడు( తేదీ 5/02/2024 సోమవారం రోజున) ఉదయం.11:00 గం ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ మరియు టెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా శాసనసభ సభ్యులు కడియం శ్రీహరి మరియు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ వస్తున్నారు. జిల్లా వైస్ చైర్మన్,జడ్పీటీసీలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ ,కోఆప్షన్ మెంబర్స్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు,జిల్లా గ్రంధాలయ మాజీ డైరెక్టర్,జిల్లా రవాణా శాఖ మెంబర్, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, పార్టీ మహిళా అధ్యక్షురాలు, మహిళా విభాగాల అధ్యక్షురాలు,యువజన,విద్యార్థి,సోషల్ మీడియా విభాగాల అధ్యక్షులు,కార్యదర్శులు,జిల్లా,నియోజవర్గ,మండల నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.



## నిరుపేదలకు ఆహారం పంపిణీ

### -ఆకలి తీర్చిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి ఫిబ్రవరి 4: వార్త మిర్రర్ ప్రతినిధిపట్టణం లోని కేకే 5 గని వద్ద నివసిస్తున్న మీరు పేదలకు ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆహారం పంపిణీ చేసి వారి ఆకలి తీర్చారు.ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో ఒక ఇంట్లో జరిగిన కార్యక్రమంలో మిగిలిన ఆహారాన్ని పడేయద్దని ముఖ్య ఉద్దేశంతో నిర్వాహకులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ కి సమాచారం ఇవ్వగా స్పందించిన సంస్థ సభ్యులు ఆహారం తీసుకుని నిరుపేదల ఆకలి తీర్చారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిమొద్దిన్ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో మిగిలిన ఆహారాన్ని వృధాగా పడేయకుండా సంస్థ సభ్యులకు సమాచారం అందించాలని తద్వారా నిరుపేదల ఆకలి తీర్చవచ్చున్సి అన్నారు.అన్నం పర బ్రహ్మ స్వరూపం అని ఆహారాన్ని వృదా చేయొద్దని కోరారు.పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున ఏదో రూపకంగా వారికి సహాయం అందించడంలో సంస్థ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్,నందిపేట రాజు,ఎండీ జావిద్ పాషా,అయిలపురం నాగరాజులు పాల్గొన్నారు



## పదవీ విరమణ సభ 94-95 ఎస్ ఎస్ సి బ్యాచ్ ఆధ్వర్యంలో

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండలం కోతులాపూర%శీ% గ్రామ సర్పంచ్ స్నేహ బంధం టీం,94-95 ఎస్ ఎస్ సి బ్యాచ్ సభ్యుడు పొట్ట సత్తయ్య పదవి విరమణ అభినందన సభ మల్కాపుర%శీ% అందోల్ మైసమ్మ దేవస్థానం వద్ద స్నేహబంధం టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పున్నం యాదగిరి, బద్దుల మల్లేష్ యాదవ్, సుర్కంటి రాజిరెడ్డి, బద్దం యాదయ్య, దూసరి వెంకటేష్ గౌడ్, కొండపర్తి మహేష్, దూసరి శ్రీను గౌడ్, వందనపు నగేష్,రాపోలు రాజేష్, మిత్రులు తదితరులు పాల్గొన్నారు



## ధర్మాజీగూడెం తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04చౌటుప్పల్ మండలం గ్రామం ధర్మోజి గూడెంలో గ్రామపంచాయతీ పాలకవర్గ కాలపరిమితి పూర్తయిన సందర్భంగా శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మానం సమావేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధారపు బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్, మాట్లాడుతూ పదవికి మాత్రమే విరమణ అని ప్రజాసేవకు కాదని తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్ అన్నారు. మాజీ వార్డు మెంబర్లను, తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులను గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్ గ్రామపంచాయతీ సిబ్బందికి సాల్వతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిన్నం లావణ్య మల్లేష్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీ లోని ప్రజలకు అనేక సేవలు అందించడంతోపాటు సంక్షేమంలో అభివృద్ధిలో గ్రామపంచాయతీని ముందంజలో నిలుపుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న వార్డు మెంబర్లు అధికారులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, స్మశాన వాటిక, దంపింగ్ యార్డ్, వీధి దీపాలు, క్రీడా ప్రాంగణం, పకృతి వనం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ కొంతం రామకృష్ణ రెడ్డి, వార్డు సభ్యులు పగిళ్ల శశికళ, ఊదరి జయమ్మ,ఏనుగు రవీందర్ రెడ్డి, పిశాటి బాలమని,జంగం నవీన్, ముటుకు లోజు ఉమా, కో ఆప్షన్ సభ్యులు గుర్రం రవీందర్, డాకోజి లలిత, గ్రామ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త కొంతం భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది చిన్నోజు శ్రీనివాస చారి, ఊదరి యాదయ్య, ఊదరి జంగయ్య, కారోబార్ జంగం సాయి, ఊదరి యాదమ్మ, ఊదరి అండమ్మ, గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

### -జర్నలిస్టులందరికీ ఆరోగ్య భీమా వర్తింపజేయాలి..

### -టియుడబ్ల్యూజే నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి పి.లక్ష్మీకాంత్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములను అధికారులు సమగ్ర సర్వే ప్రకారం పరిరక్షించాలి అని కోరుతూ చౌటుప్పల్ మండల విలేకరులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం కు మూడవ రోజుకు చేరుకున్నాయి మూడవరోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు టియుడబ్ల్యూజే (ఐ జే యు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పి.లక్ష్మీకాంత్ ఆదివారం దీక్ష శిబిరానికి వచ్చి జర్నలిస్టులకి పూలదండలు వేసి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కేటాయింపులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు.ఎన్నికల ముందు స్థానిక శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేదలైనటువంటి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానన్న హామీని నెరవేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతేకాక ప్రతి జర్నలిస్టుకి 10 లక్షల ఆరోగ్య భద్రత వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.ఈరిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## కోడి భవ్య గాద వైష్ణవి కుటుంబాలకు న్యాయం చేయాలి:టిఎంఆర్పీఎస్

"ఎస్సీ హాస్టల్లో ఉరివేసుకుని చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50లక్షల ఎక్స్ గ్రేసియా నన్న లేనియెడల ప్రభుత్వ ఉద్యోగమన్న ఇవ్వాలని టిఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ మాదిగ డిమాండ్" ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04 : కోడి భవ్య గాద వైష్ణవిల కుటుంబాలకు న్యాయం చేయాలి...... యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో10వ తరగతి చదువుతు %బాజ% హాస్టల్లో ఉంటున్న కోడి భవ్య గాధ వైష్ణవి లు హాస్టల్ లో ఉరివేసుకొని చనిపోయినారు దీనిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి దీనిపై తక్షణమే ప్రభుత్వము విచారణ జరిపించి అత్యులకు కారణమైన ఉపాధ్యాయులైనటువంటి ప్రభుత్వ అధికారులపై తగు చర్య తీసుకుని చనిపోయిన కుటుంబల తల్లిదండ్రులకు ఒకరికి 50 లక్షలు చొప్పున కోటి రూపాయలు పరిహారంఎక్స్గ్రేషియా ఇవ్వాలని లేని ఎడల ఆ కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అనిప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా దీనిపై తక్షణమే చర్య తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ మాదిగ కుసంగి కిరణ్ బొట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసిన యువకులు



వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 04: జగిత్యాల జిల్లా భీమరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన అడ్లగట్ట రాజేశ్వరి అనే పేషెంట్ కి అత్యవసరంగా %ూ% పాజిటివ్ రక్తం అవసరం ఉందని వైద్యులు తెలుపగా వెంటనే స్పందించి అదే గ్రామానికి చెందిన ఎర్ర విజయ్ ( యూత్ కాంగ్రెస్ నాయకుడు), భూరం అరుణ్ కుమార్ ( భీమరం మండలం సోషల్ మీడియా ఇన్చార్జ్) రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను హాస్పిటల్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు గ్రామస్తులు,యువకులు అభినందించారు.

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ చొరవతో మేజర్లకు నీటి విడుదల.. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



మిర్యాలగూడ, ఫిబ్రవరి:-4 (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని రైతులు, గ్రామస్థులు మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హైదరాబాద్ వెళ్లి త్రాగునీటి అవసరాలకు తగిన నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనముల రేవంత్ రెడ్డి , నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చి ప్రజలు పడుతున్న తాగునీటి విషయంపై తెలియజేయడంతో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎడమ కాలువ పలు మేజర్లకు నీటిని విడుదల చేశారు. దీంతో తాగునీటి సమస్యతో పాటు కొంత సాగు నీటి సమస్య తీరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ఎడమ పరిధిలో గ్రామాలలో వేసవి కాలంలో తాగు, సాగు నీటికి ఇబ్బందులు పడుతున్నా గ్రామాలను రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను అభినందనలు తెలుపుతున్న రైతులు ప్రజలు ఎడమ కాలువ పరిధిలోని ప్రధాన మేజర్లైన వజిరాబాధ్, ముదిమానిక్యం , ముల్కల కాల్వ మేజర్లలోకి నీటి విడుదల కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



## సర్పంచ్ గా సేవ సంతృప్తినిచ్చింది

### పదవి లేకున్నా ప్రజా సేవలో ఉంటా: గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్

గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానం, వీడ్కోలుబీ ఫిబ్రవరి 04: (వార్త మిర్రర్ న్యూస్): ఐదేండ్లపాటు సర్పంచుగా అందించిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, అధికార ప్రతినిధి, శంకర్పల్లి మండల గోపులారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ అన్నారు. సర్పంచుగా పదవి కాలం ముగించుకున్న సందర్భంగా ఆదివారం మాజీ ఉప సర్పంచ్, వార్డు సభ్యుల, ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కు సన్మా నం, వీడ్కోలు సమావేశం నిర్వహించారు.గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మాజీ సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు, గ్రామపెద్దలు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఐదేళ్ల పాటు గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా కృషి చేశానని అన్నారు. సర్పంచుగా అందించిన సేవలు సంతృప్తిని ఇచ్చాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్షమేరకు ఉన్నత పదవులు పొంది ప్రజా సేవకు పాటుపడతానని అన్నారు. అదేవిధంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్పంచుగా చిన్న వయస్సులోనే మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ చేసిన అభివృద్ధి, సంక్షేమం చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు.



## నాగార్జునసాగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 04 వార్తా మిర్రర్ :

నల్లగొండ జిల్లా పార్లమెంట్ ఎన్నికల నాగార్జునసాగర్ నియోజకవర్గానికి అసెంబ్లీ కోఆర్డినేటర్ గా కాంగ్రెస్ యువజన రాష్ట్ర కార్యదర్శి , ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నాగార్జునసాగర్ నియోజకవర్గానికి అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడతానని కాంగ్రెస్ పార్టీ విజయానికి తాను ఎల్లవేళలా నాయకులకు కార్యకర్తలకు సహకరిస్తాననీ ఆమె అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధిస్తుందని ఆమె అన్నారు. సాధారణ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజాపాలనను ప్రజలు కోరుకున్నారని అదేవిధంగా కేంద్ర స్థాయిలో రాహుల్ గాంధీ నేతిత్వాన్ని భారతదేశ ప్రజలు కోరుకుంటున్నారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. నాగార్జునసాగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, పెద్దలు సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి కి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జర్పుల లక్ష్మీ తిరుపతి నాయక్.



## విద్యార్థులకు విద్యతో పాటు క్షేత్రస్థాయి పరిశీలన జ్ఞానం అవసరం: ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 04: (వార్త మిర్రర్ న్యూస్): విద్యార్థులకు విద్యతో పాటు క్షేత్రస్థాయి పరిశీలన జ్ఞానం అవసరం అని శంకర్‌పల్లి మండల కొండకల్ తండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ అన్నారు. ఆదివారం విజ్ఞాన యాత్రలో భాగంగా నగరంలోని సచివాలయం, అమరవీరుల స్తూపం, అంబేద్కర్, బుద్ధుని విగ్రహాలను, లుంబిని పార్క్, ఓషన్ పార్క్ లను విద్యార్థులతో కలిసి సందర్శించి వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు అశోక్, బాలమణి, కమలమ్మ, ఈశ్వర్, మహేందర్, శ్రీకాంత్, అశ్విని, సుదీక్ష, శ్రావణి, నికిత ఉన్నారు.



## శివ స్వాములకు అన్నదానం మహాదానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో వలిగొండ రోడ్డులో నూతన శివాలయంలో దీక్ష చేపట్టిన శివ స్వాములకు కారింగీ రాములు చేతుల మీదుగా అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ శివ స్వాములకు అన్నదానం చేయుటము తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. శివ స్వాములకు అన్నదానం చేయుటము మా కుటుంబానికి చాలా సంతృప్తి కలుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు బండి స్వామి, దోటి రమేష్, వెంకటరమణ, వీరమల్ల దాస్, కారింగు రాములుగౌడ్, బొంగు శీను స్వామి, దొనకొండ రాజు జింక వెంకటేశం శ్రీమన్నారాయణ సాయి సదానందం, నరసింహ, దోర్నాల గజేందర్,విగ్నేష్, మధు, అర్చకులు సంతోష్ కుమార్,సేవకురాలు లక్ష్మమ్మ మాత, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు..




## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

చిట్యాల వార్తా మిర్రర్:నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో 65 వ నెంబర్ జాతీయ రహదారిపై కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన గూడపూరి ప్రశాంత్ (28) యువకుడు దుర్మరణం చెందాడు ఏపీ 29 బి ఎ 4709 నెంబర్ గల బైక్ పై కేతపల్లి మండలం నుండి హైదరాబాదు వెళ్తుండగా మార్గమధ్యలో చిట్యాల మండలం పరిధిలోని పెద్దకాపరతి గ్రామ శివారులో రామ్నాథ్ కోళ్ల ఫారం ముందు వచ్చేసరికి సాయంత్రం ఐదు గంటల సమయంలో ఏపీ 05 టిఎఫ్ 1591 నెంబర్ గల డీసీఎం డ్రైవర్ తన డిసిఎం ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మృతుడి బైక్ ను వెనక టకరు ఇవ్వగా అతని పైనుండి డిజైన్ పెల్లి అక్కడికక్కడే మృతి చెందాడు అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చిట్యాల ఎస్సై నవీన్ తెలిపారు



## గ్రామాల్లో తిరుగుతున్నా దొంగ స్వాములు

## దొంగ స్వాములను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పిన తంగళ్లపల్లి గ్రామస్తులు అపరిచిత వక్తులు కనబడితే లవెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో సంప్రదించండి కోహెడ ఎస్సై తిరుపతి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4సిద్దిపేట జిల్లా కోహెడ మండలములోని తంగళ్లపల్లి గ్రామంలో కొత్తూరు రవి ఇంటికి ఇద్దరు హనుమాన్ మాల ధరించిన వక్తులు ఇంట్లోకి ప్రవేశించి రవి వాళ్ళ భార్యతో తమ ఇంట్లో దేవుడు లేరని దేవుడుని రప్పిస్తానని మాయమాటలు చెప్పి గ్లాసు లో నీళ్లు,కుంకుమ, పసుపు తిసుకొని రమ్మని చెప్పి అతని దగ్గర ఉన్న తెల్లటి పౌడర్ అందులో కలిపిన నీటిని తీర్థం లాగా తాగిపించారు.వెంటనే ఆ మహిళ స్పోహ తప్పి పడిపోయింది.వెంటనే ఇద్దరు వక్తులు పారిపోయారు. ఆచూకీ కోసం వారి భర్త బయటకు వచ్చి చూడగా వారు కనబడకుండా పోయారు.గ్రామస్తులకు సమాచారం అందించగానే వారు కూడా ఆచూకి కోసం వేతకగా ధర్మబావి సమీపంలో దొరికారు.వారిని గ్రామ ప్రజలు అడుగగా నేను అలాంటి వాళ్ళము కదని సమాధానం చెప్పారు.ఆ వక్తులను గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉంచి గ్రామ సర్పంచ్ పోలీసులకు సమాచారం అందించారు.సంఘన స్థలానికి పోలీసులు చేరుకొని స్వాములను కోహెడ పోలీస్ స్టేషన్ కి తరలించారు.కోహెడ ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వక్తులు,కనబడితే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.



## ఇటీవల మృతి చెందిన సీతారాంపురం గ్రామానికి మల్లిపెద్ది రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన

### ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో మాజీ సర్పంచ్ మలిపెద్ది మాధవిమాధవరెడ్డి మామా మల్లిపెద్ది రాజిరెడ్డి (గుండాల మండల ఆంధ్రజ్యోతి విలేకరి మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి తండ్రి) ఇటీవల పరమపదించడం జరిగింది.ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియచేసి, వారి కుటుంబ సభ్యులను ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో మరియు స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి పరామర్శించిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ . ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి , మాజీ సర్పంచ్ బబ్బూరి సుధాకర్ , బి.ఆర్.ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గూడ మధుసూదన్ గౌడ్ , తాజా మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ , గ్రామశాఖ అధ్యక్షులు కాషాయ్య , నాయకులు మొగులాల్ సాయికుమార్ , పరుశరామ్ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు మరియు క్రీడోత్సవాలకు విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 04 :

ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మరియు క్రీడోత్సవాలకు...బుడిగే శ్రీశైలం 25,116/- రూ,,లు బీరాయిపల్లి మాజీ సర్పంచ్,పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్ గౌడ్ 11,116/- రూ,,లుబీమజ్జిగ యాదగిరి 11,116/- రూ,,లుబీమురారిశెట్టి సతీష్ తండ్రి శంకరయ్య 11,116/- రూ,,లుబీరాయిపల్లి మాజీ సర్పంచ్ జెట్ట లక్ష్మి - ధనుంజయ 5116/- రూ,,లుబీరాయిపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జెట్ట నవీన్ 5116/- రూ,, లుబీ ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ యూత్ సభ్యులు దిగోజు శ్రీనివాస చారి,మొలుగురి రాజు, తొండల అనిల్, కోరే మహేష్, నాతి వినయ్, లోడి మణికంఠ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## యశోద ఆసుపత్రికి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారితో పాటు పొద్దుటూరు రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి రిసీవ్ చేసుకున్న, చేవెళ్ల ఎమ్మెల్యే తనయుడు మొయినాబాద్ జడ్పిటిసి, కాలె శ్రీకాంత్

శంకర్ పల్లి:ఫిబ్రవరి 04:(వార్త మిర్రర్ న్యూస్): గత వారం రోజులుగా స్వల్ప అనారోగ్యంతో బాధపడుతూ, సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న, చేవెళ్ల హ్యాట్రిక్ ఎమ్మెల్యే కాలె యాదయ్య గారిని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారు, పరామర్శించడానికి రాగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తనయుడు మొయినాబాద్ జడ్పిటిసి కాలె శ్రీకాంత్ కేటీఆర్ గారిని రిసీవ్ చేసుకొని, తన తండ్రి ఉన్న బ్లాక్ లోకి తీసుకొని వెళ్ళాడు, ఎమ్మెల్యే ను కలిసిన కేటీఆర్, అనారోగ్యానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకుని, మీరు త్వరగా కోలుకొని, ప్రజా క్షేత్రంలోకి రావాలని, కోరుకుంటున్నానని తెలియజేశారు, ఇప్పుడు నిలకడగానే ఉందని, త్వరలో ప్రజల మధ్యకు వస్తానని కేటీఆర్ తో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలియజేసినట్టు సమాచారం, పరామర్శించిన వారిలో,కేటీఆర్ గారితో పాటు పొద్దుటూరు గ్రామ రంగారెడ్డి జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పొద్దుటూరు ఎంపిటిసి బొల్లారం వెంక రెడ్డి గారు ఉన్నారు. త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని తన చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు ప్రార్థిస్తున్నారు.



## మున్నూరు కాపులు ఐక్యత తో ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలి

### మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం 11వ వార్షికోత్సవము

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 4 మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం 11వ వార్షికోత్సవము ఆదివారం రోజున వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, తీన్మార్ మల్లన్న, తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడిల శ్రీనివాస్ బిజెపి నాయకులు పడాల తిరుపతి మరియు మున్నూరుకాపు పెద్దలందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యత తో ముందుకు సాగాలని, ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. అదేవిధంగా అభివృద్ధి చెందిన దేవస్థానాల సన్నిధిలో నిత్య అన్నదాన సత్రాల నిర్మాణం చేపట్టాలని పెద్దలు మాట్లాడడం జరిగింది కార్యక్రమానంతరం పాల్గొన్న పెద్దలను ఘనంగా సన్మానించారు.



## రైస్ మిల్ లారీ డ్రైవర్స్ క్లీనర్స్ ల సమస్యను పరిష్కరించాలి సిఐటీయు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4:-( వార్త మిర్రర్) రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిఐటియూ కార్యాలయంలో మిర్యాలగూడ రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్స్ క్లీనర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి యూనియన్ అధ్యక్షులు కోమళ్ల నరసింహ, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాబురావు, చిట్టి మల్ల సైదులు, సహాయ కార్యదర్శులు ఎస్కే లతీఫ్, జమ్ముల హనుమంతరావు కోశాధికారి రేమల్ల సత్యనారాయణ చింతలచెరువు వెంకటేష్ కుంచం రాజు, వెంకటేష్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానించిన విద్యానగర్ కాలనీ వాసులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ సి డి పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్ కు ఉత్తమ అవార్డు రావడం జరిగింది. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ సుమన్ కళ్యాణ్ కు శాలువాతో సన్మానించడం జరిగింది. ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ అవార్డు రావడం చౌటుప్పల్ కు ఎంతో గర్వకారణం అని అన్నారు. అంకితభావంతో విధులు నిర్వహించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఆకా%శీ%క్షించారు,సోమనంద క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయ,కాలనీ అధ్యక్షుడు మండలోజు సుభాష్ చంద్ర చారి, ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత్ రెడ్డి, కిరాణం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఢిల్లీ శంకర్ రెడ్డి, అయ్యడప్పు ప్రతాప్ రెడ్డి, వీసం చంద్రారెడ్డి, వనం రాజు, దండం సత్తిరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, సంచు రాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, వీరమల్ల సత్యనారాయణ, తూర్పునూరు మల్లేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తూర్పునూరు మల్లేష్ గౌడ్, బడుగు నరసింహ, తిరందాస్ వెంకటేష్ , గర్దాస్ నరసింహ,తదితరులు పాల్గొన్నారు..



## విహారయాత్రకు బయలుదేరిన ట్రీనిటీ విద్యార్థులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 04

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రీనిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు కు విహార యాత్ర లో హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి శీతాకాల విడిది భవనాన్, తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయాన్ని, జింకల పార్కు ని విద్యార్థిని విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రీనిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల. ఉపాధ్యాయులు వ్యాయామా ఉపాధ్యాయులు సందర్శించారు..

# విజయ్ తనకు బాగా కావాల్సిన వాడు

## నటి రష్మిక మందన్న అంతరంగం





రష్మిక మందన్న ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది. ఒక బాలీవుడ్ మీడియాకి తను ఇంటర్వ్యూ ఇచ్చింది, అందులో అన్ని విషయాలు గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ గురించి కూడా మాట్లాడింది. అంటే అతను తనకి ఎంత కావలసినవాడు, అతనితో తనకున్న అనుబంధం అన్నిటికీ ఒక క్లారిటీ ఇచ్చేసింది. తన జీవితంలో విజయ్ ఎటువంటి పాత్ర పోషించాడు అనే విషయం మీద కూడా రష్మిక ఆ ఇంటర్వ్యూ లో మాట్లాడింది.తామిద్దరూ నటులుగా కలిసి పెరిగామని చెప్పుకొంచింది. అందువలన అతను తనకి బాగా కావాల్సిన వాడని, తన జీవితంలో అతని పాత్ర చాలా ముఖ్యమైనది అని కూడా చెప్పింది రష్మిక. 'నా జీవితంలో నేను ఏమి చేసినా అందులో అతని కాంట్రిబ్యూషన్ ఖచ్చితంగా ఉంటుంది. నేను చేసే ప్రతి పనిలో అతని సలహా తీసుకుంటాను, అతని అభిప్రాయం తనకు ఎంతో అవసరమని' రష్మిక ఈ ఇంటర్వ్యూ లో చెప్పింది. ఏదైనా సలహా అడిగితే అతను వెంటనే అవుననే, కాదనో చెప్పాడని, అది ఎందుకు మంచిది, అది ఎందుకు చెయ్యకూడదు అనే విషయాల మీద కూలంకషంగా చెప్పి అప్పుడు తన సలహా ఇస్తాడని చెప్పింది రష్మిక. అందుకే అతను తన జీవితంలో వ్యక్తిగతంగా అందరికంటే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని అతను అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని, విజయ్ దేవరకొండ గురించి రష్మీక ప్రస్తావించింది.

# కామాక్షి.. అందాల ఆరబోత

సినిమాల్లో ఒక విధంగా..అంటే అందంగా, చీరకట్టు ఇలా సంప్రదాయంగా కనిపించే హీరోయిన్లు ..బయట మాత్రం రఫ్ఫాడిస్తారు. వెండితెర మీద సినిమా చూస్తున్నప్పుడు అందులోని కథానాయికలు ఒకలా కనపడతారు, అదే నిజ జీవితంలో సామజిక మాధ్యమంలో వాళ్ళు పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే తెరమీద చూసింది వీళ్ళనేనా అనే సందేహం వస్తుంది. అంతలా ఒకదానితో ఒకటి అసలు పోలికలు వుండవు. 'మా ఊరి పొలిమేర' సినిమా రెండు పార్టులుగా వచ్చింది, మొదటిది డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో నేరుగా విడుదలైతే, రెండోది థియేటర్స్ లో విడుదలైంది. మొదటి పార్టులో ఎంతో బోల్డ్ పాత్రలో కనపడిన కామాక్షి ఆ సినిమాలో ఒక పల్లెటూరి ఆమె పాత్రలో ఒదిగిపోయింది. ఆ సినిమా ఆమెకి మంచి పేరు తీసుకువస్తే, రెండో పార్టులో కూడా ఆమె అదే పాత్రని కంటిన్యూ చేశారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, కామాక్షికి మంచి పేరు తీసుకు వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ ఆమె ఇంకా మంచివి, పెద్దవి చెయ్యాలని అనుకుంటోంది. నిజ జీవితంలో డాక్టర్ గా వున్న కామాక్షి 'పొలిమేర' సినిమా చేతబడి నేపధ్యంగా వచ్చిన కథ కావటంతో, అటువంటివి తాను నమ్మను అని చెప్పారు. ఆ సినిమాకి మాటలు రాయటంలో కూడా కామాక్షి సహాయం చేశారు, అలాగే దర్శకత్వ శాఖలో కూడా పని చేశారు. అన్నీ నేర్చుకోవాలి, తెలుసు కోవాలని అని అంటున్న ఆమె ముందు ముందు దర్శకత్వం చేస్తానేమో అని కూడా చెప్పారు. ఇప్పుడు ఆమె ఒక గ్లామరస్ ఫోటో ఒకటి ఆమె ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు 'పొలిమేర' సినిమాల వేసింది ఈమేనా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతలా ఈ గ్లామర్ ఫోటోలో కనిపిస్తున్నారు కామాక్షి.



# శర్వానంద్‌తో జతకట్టనున్న మాళవికా నాయర్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ 'మనమే'. వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తుండగా.. ఈ సినిమాను శమంతకమణి, దేవదాస్ చిత్రాల ఫేమ్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా పూర్తి అవ్వకముందే మరో సినిమా సైన్ చేశాడు శర్వానంద్. లూజర్ తో మంచి పేరు తెచ్చుకున్న అభిలాష్ రెడ్డితో తన తదుపరి వెంచర్‌లో శర్వానంద్ నటించనున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో హీరోయిన్‌గా టాలీవుడ్ నటి మహానటి ఫేమ్ మాళవిక నాయర్ ను తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మాళవిక నాయర్ ను మేకర్స్ సంప్రదించగా.. మాళవిక గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. యువి క్రియేషన్స్ ఈ ప్రాజెక్ట్ ను నిర్మించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మరో పల్లెటూరి ప్రేమకథ..రాధామాధవం !




టాలీవుడ్‌లో పల్లెటూరు కథలు ఎప్పుడూ హిట్ ఫార్ములాయే.పల్లెటూరి నేపథ్యంలో వచ్చిన మెజారిటీ ప్రేమ కథలు విజయాలు సాధించాయి. ఆ జానర్ చిత్రాలకు ఎప్పుడూ ప్రేక్షకాదరణ ఉంటుంది. ఇప్పుడు కొత్తగా మరో ప్రేమకథా చిత్రం తెరకెక్కుతోంది. యువనటులు వినాయక్ దేశాయ్, అపర్ణా దేశాయ్ జంటగా రూపుదిద్దుకొంటున్న ప్రేమకథా చిత్రం 'రాధామాధవం' . ఈ సినిమాకు దాసరి ఇస్సా దర్శకత్వం వహిస్తుండగా.. గోనాల్ వెంకటేశ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకోగా ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ట్రైలర్ బాగుందని మంచి పల్లెటూరి ప్రేమకథ చూడబోతున్నామని ఫీలింగ్ కలిగించిందని వెల్లడించారు. ఇక ఈ మూవీ మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు శ్రీకాంత్ చెప్పారు.

# సంజయ్‌లీలా భన్సాలి..హీరామండి





పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటారు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే భన్సాలీ నిర్మాతగా మారి తెరకెక్కిస్తున్న తాజా వెబ్ సిరీస్ హీరామండి: ది డైమండ్ బజార్. ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్ తో డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో నేరుగా విడుదల కానుండగా.. దీనికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌తో పాటు గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితి రావ్ హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్‌లు మహారాణుల మాదిరిగా దర్శనం ఇచ్చారు. ఒకే ఫ్రేమ్ లో అందాల తారలను దించేశారు.

# హృదయాన్ని కదిలించే కథ



మణికందన్, శ్రీగౌరిప్రియ నటించిన తమిళ చిత్రం 'ట్రూ లవర్'. ప్రభురామ్ వ్యాస్ దర్శకుడు. ఈ సినిమాను దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్‌కేఎన్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నెల 10న విడుదలకానుంది. ఆదివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మారుతి మాట్లాడుతూ 'ఓ జంట తమ ప్రేమను కాపాడుకునేందుకు ఎలాంటి సంఘర్షణను అనుభవించారనే అంశాన్ని ఈ సినిమాలో హృద్యంగా చూపించారు. దర్శకుడు అనుభవంలోంచి వచ్చిన కథ ఇది. దాదాపు ఆరేళ్లు కష్టపడి ఈ స్క్రిప్ట్ రాసుకున్నానని డైరెక్టర్ నాతో చెప్పాడు. ఇలాంటి చక్కటి ప్రేమకథను తెలుగు ప్రేక్షకులు మిస్ చేసుకోవద్దని కోరుతున్నా' అన్నారు. 'ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలను చూస్తున్నప్పుడు మేము తీసిన 'బేబి' సినిమా గుర్తుకొచ్చింది. రెండు రోజుల ముందుగానే ప్రీమియర్స్ వేస్తున్నాం. ప్రేమలో ఉన్నవాళ్లు, ప్రేమించాలనుకునే వాళ్లందరూ ఈ సినిమాను తప్పకుండా ఇష్టపడతారు' అని నిర్మాత ఎస్‌కేఎన్ తెలిపారు. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకొని డబ్బింగ్ చెప్పానని హీరో మణికందన్ అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: శ్రేయాస్‌కృష్ణ, సంగీతం: సీన్ రోల్డన్, తెలుగు సంభాషణలు: మౌళి, తెలుగు రిలీజ్: మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్, రచన–దర్శకత్వం: ప్రభురామ్ వ్యాస్.



# రామాయణలో కొత్త సాంకేతికత!

నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న 'రామాయణ'లో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యష్ కనిపించనున్నారు. ఈ ఇతిహాసం 2025 ద్వితీయార్థంలో విడుదల కానున్నది. ఈ చిత్రాన్ని ఈ నెలలో లేదా మార్చిలో కచ్చితంగా పట్టాలెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. రామాయణం మొత్తం ప్రపంచాన్ని నితేశ్ తివారీ ఇప్పటికే నిర్మించినట్లు తెలుస్తున్నది. ఈ సినిమాతో ఫిల్మ్ మేకింగ్‌కు సంబంధించి కొత్త సాంకేతికతను పరిచయం చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనికి సంబంధించిన టెస్ట్ షూట్ రన్‌ను ఇప్పటికే అనేక సార్లు నిర్వహించినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమాలో రావణుడి పాత్ర కోసం మేకర్స్ సంప్రదించినప్పుడు యష్ వెంటనే ఒప్పుకోలేదు. అభిమానులు తనను రావణ పాత్రలో చూడగలుగుతారా..? అన్న సందిగ్ధంలోనే కొన్నిరోజులు ఉండిపోయారు. వారి నుంచి స్పష్టమైన అభిప్రాయం వ్యక్తమైన తర్వాతే ఈ క్యారెక్టర్‌ను ఓకే చేశారు. యష్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'టాక్సిక్' ప్రధాన భాగంలో నిమగ్నమయ్యారు. ఇది పూర్తిచేసిన తర్వాత జూలై నెలలో 'రామాయణ' బృందంలో చేరనున్నారు.

# గోవాలో నాగ్ సినిమా

అగ్ర హీరోలు నాగార్జున, ధనుష్‌లతో దర్శకుడు శేఖర్ కమ్ముల భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. శ్రీవెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్న ఈ సినిమా కొద్ది రోజుల క్రితమే లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాకు సంబంధించిన తాజా షెడ్యూల్ నేటి నుంచి గోవాలో ప్రారంభంకానున్నట్లు తెలిసింది. ఇందులో నాగార్జున, ధనుష్ పాల్గొంటారని..కొన్ని ముఖ్యఘట్టాలను తెరకెక్కిస్తారని చెబుతున్నారు. తనదైన శైలి సెన్సిబుల్ ఎమోషన్స్‌తో పాటు అంతర్లీనంగా చక్కటి సందేశాన్ని కలబోసి దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని చెబుతున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా, దేవిశ్రీప్రసాద్ సంగీతాన్నందిస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038